ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72137
Office: Three Lines—77126

Regd. No. H/SD-6

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

సంక్రాంతి వెంకుగట్ల క్రొత్తగా వచ్చాయి
సూటింగులు, షర్టింగులు, చీరలు
మరియు డ్రెస్‌మెటీరియల్స్ విచ్చేయండి
భోటాయ్ ట్రేడింగ్ కంపెనీ
జాతీ పోస్టాఫీస్ ఎదుట, పత్తర్ గట్టి, హైదరాబాద్
ఫోన్: 41482
ప్రత్యేకంవలితిన భోటాయ్
సాధన
ఇక్స్‌ట్రైల్ మిల్స్(ప్రైవేట్)లిమిటెడ్, బాంబే

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఇబ్బంది లేకుండా మంచిసర్వీసుకు
వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్
సిల్క్ అండ్ వింధోక్ తయారుచేయువారు
శ్రీ వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
కం. 1 న్యూ లోయిగూడ, సికిందరాబాద్.
ఫోన్: 77797.

సంపుటి: 15 సంచిక 101 • సికిందరాబాద్ 11—1—1975 శనివారం • 4 పేజీలు: 18 పైసలు

కాంగ్రెస్‌ను పటిష్టం చేయడానికి నియోజకవర్గ కమిటీల ఏర్పాటు

విద్యార్థులలో అసంతృప్తి హింసాధోరణులపై ప్రధాని, బారువాచర్చలు

ఢిల్లీ కళాశాల అధ్యాపకులతో సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 10 (పి. టి. ఐ)

విద్యార్థులలో అలముకొన్న అసంతృప్తి నివిధ లక్ష్యాలు సాధనకై రాజ్యాంగేతర వర్గాలతో అనుసరిస్తున్నందువల్ల ఉత్పన్నమైన సమస్యల నుండి ఢిల్లీ కళాశాల అధ్యాపకులతో జరిపిన రహస్య సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షులు డి. కె. బారువా చర్చించారు.

విద్యార్థులలో పెరుగుతున్న హింసాధోరణుల నివిధ జాతీయ సమస్యలను ఈ సమావేశంలో చర్చించారని తెలుస్తున్నది.

పార్లమెంటుసభ్యులు (హెచ్చెవర్ వి. వి. దత్ కథనాన్ని అనుసరించి ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపకులపతి జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఉపకులపతి కళాశాల అధ్యాపకులు 50 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో పత్రికా ప్రతినిధులు పాల్గొనడానికి అనుమతి ఇవ్వలేదు. ప్రధాని కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సమావేశంలో ఏమి చెప్పారో వివరాలు తూడా వెలడించలేదు. శ్రీమతి గాంధీ ఏమని నిముషాలు సేపు ప్రసంగించారని తెలుస్తున్నది, రాష్ట్రంలోని 42 లోకసభ నియోజకవర్గాలకు ఒక్కొక్కదానికి ఒక్కొక్కటి చొప్పున వెంటనే 42 "నియోజకవర్గ కమిటీ"లను ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించినది పార్టీ వ్యవస్థను పటిష్టం చేయడానికి ఈనిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రంలో శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ పనుకుబడిని. ఆయన ఉద్యమ వ్యాపిని నిరోధించే ముఖ్యోద్దేశంతో ఈ కమిటీలను ఏర్పాటుచేయాలని నాగార్జునసాగర్‌లో జరిగిన కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో నిర్ణయించారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ సంక్రాంతి తర్వాత కమిటీల పేర్లను ప్రకటిస్తారు.

ఈ కమిటీలు బారియెత్తువ ప్రజలను కలుసుకుని, రాజకీయ రంగంలో ప్రజలు తున్న ప్రజాస్వామిక వ్యతిరేక ధోరణుల సమాదాన్ని బారికి తెలియపరుస్తాయని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు శ్రీ వి. వి. రాజు వివరించారు.

పత్రికా విలేకరులు ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ వి. వి. రాజు, శ్రీ వి. వెంకటనారాయణ ఈ కొత్త కమిటీలను ఆకస్మిక ఎన్నికలకు పార్టీ బరువున ఏర్పాట్లు చేయడానికి ఏర్పాటు చేయడం లేదని అన్నారు.

జిల్లాలో ఇప్పుడున్న 21 జిల్లాకాంగ్రెస్ కమిటీలు చాలా పెద్దవిగా ఉన్నందువల్ల ప్రజలకు సన్నిహితంగా వెళ్ళి సమర్థవంతంగా పనిచేయడానికి వీలు ఉండటంలేదని తూనాగార్జునసాగర్ శిబిరం నిర్ణయాల అమలు

నాగార్జునసాగర్ శిబిరం నిర్ణయాల అమలు చర్యలపై వి. బి. రాజు వివరణ

హైదరాబాదు జనవరి 10 (పి. టి. ఐ)

రాష్ట్రంలోని 42 లోకసభ నియోజకవర్గాలకు ఒక్కొక్కదానికి ఒక్కొక్కటి చొప్పున వెంటనే 42 "నియోజకవర్గ కమిటీ"లను ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించినది పార్టీ వ్యవస్థను పటిష్టం చేయడానికి ఈనిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రంలో శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ పనుకుబడిని. ఆయన ఉద్యమ వ్యాపిని నిరోధించే ముఖ్యోద్దేశంతో ఈ కమిటీలను ఏర్పాటుచేయాలని నాగార్జునసాగర్‌లో జరిగిన కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో నిర్ణయించారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ సంక్రాంతి తర్వాత కమిటీల పేర్లను ప్రకటిస్తారు.

ఈ కమిటీలు బారియెత్తువ ప్రజలను కలుసుకుని, రాజకీయ రంగంలో ప్రజలు తున్న ప్రజాస్వామిక వ్యతిరేక ధోరణుల సమాదాన్ని బారికి తెలియపరుస్తాయని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు శ్రీ వి. వి. రాజు వివరించారు.

పత్రికా విలేకరులు ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ వి. వి. రాజు, శ్రీ వి. వెంకటనారాయణ ఈ కొత్త కమిటీలను ఆకస్మిక ఎన్నికలకు పార్టీ బరువున ఏర్పాట్లు చేయడానికి ఏర్పాటు చేయడం లేదని అన్నారు.

జిల్లాలో ఇప్పుడున్న 21 జిల్లాకాంగ్రెస్ కమిటీలు చాలా పెద్దవిగా ఉన్నందువల్ల ప్రజలకు సన్నిహితంగా వెళ్ళి సమర్థవంతంగా పనిచేయడానికి వీలు ఉండటంలేదని తూనాగార్జునసాగర్ శిబిరం నిర్ణయాల అమలు ప్రగతిని నిరంతరం పరిశీలిస్తూ మధ్య మధ్య సమీక్షకూడా చేస్తూఉంటాయి.

కూసంస్కరణలు, పార్టీ ఇతర కార్యక్రమాల అమలు విషయంలో సాధించిన ప్రగతిపై ముఖ్యమంత్రి శిబిరానికి ఒక నివేదిక సమర్పించారు.

ఆర్థిక నిపుణుల కమిటి

రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి ప్రగతి చాలా మందగించడానికి కారణాలను పరిశీలించి, వేగాన్ని హెచ్చించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు ఇచ్చే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెస్ పక్షం త్వరలోనే ఒక ఆర్థికనిపుణుల కమిటీని నియమిస్తుంది.

ఆర్థిక వ్యవసాయ ద్రవ్యోల్బణం ప్రభావాన్ని అరికట్టడానికి దళాలు తీసుకోవలసిన అవసరమని నాగార్జునసాగర్ శిబిరం నొక్కి చెప్పినది.

పై "ఆర్థిక మండలి" ఆర్థిక నిపుణులు ఆత్యుదయ భావాలుకల పారిశ్రామికులు కార్మిక నాయకులు, రాజకీయార్థిక వ్యవహారాలలో నైపుణ్యంకల రాజకీయజ్ఞులు ఉంటారు.

గాంధేయ పద్ధతులు స్వాతంత్ర్య సమరం రోజులలో కాంగ్రెస్‌వాదులకు ఉన్న ప్రతిష్ఠను తిరిగి సంపాదించడానికి యత్నించాలని శిబిరం వర్చలలో అభిప్రాయం వ్యక్తమైనదని శ్రీ రాజు తెలిపారు.

పార్టీ సభ్యులు మహాత్ముడు, జవహర్‌లాల్ వి. హుల్లోధించిన నైతిక సూత్రాలను ప్రచారం జేయడమేగాక స్వయంగా వాటిని అచ్చరణగా ఆచరించాలని శిబిరంలో పాల్గొన్నవారు అభిప్రాయపడినట్లు ఆయన వెల్లడించారు.

దేశంలో నేడు ఆర్థికంగా ఉన్న క్లిష్ట పరిస్థితి ప్రజాస్వామ్య వ్యతిరేక ఆందోళనలు జయలేదానికి అనువుగా ఉన్నదని నాగార్జునసాగర్ శిబిరంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గుర్తించారని శ్రీ రాజు చెప్పారు.

పత్రికా సమావేశానికి ముందు శ్రీ వి. వి. రాజు, శ్రీ వి. వెంకటనారాయణ ఈ కొత్త కమిటీలను ఆకస్మిక ఎన్నికలకు పార్టీ బరువున ఏర్పాట్లు చేయడానికి ఏర్పాటు చేయడం లేదని అన్నారు.

జిల్లాలో ఇప్పుడున్న 21 జిల్లాకాంగ్రెస్ కమిటీలు చాలా పెద్దవిగా ఉన్నందువల్ల ప్రజలకు సన్నిహితంగా వెళ్ళి సమర్థవంతంగా పనిచేయడానికి వీలు ఉండటంలేదని

జయప్రకాశ్ అనుకూల ప్రకటనలు చేసే కాంగ్రెస్ వారిపై చర్య

పి.సి.సి. అధ్యక్షుడు వెంకటనారాయణ హెచ్చరిక

(ఆంధ్రభూమి విలేకరి)
హైదరాబాద్, జనవరి 10

శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్‌కు అనుకూలమైన భావాలను వ్యక్తపరచే కాంగ్రెస్ వారుంటే "అవసరమైన, వీలైన" చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి వెంకటనారాయణ అన్నారు.

నాగార్జునసాగర్‌లో జరిగిన కాంగ్రెస్ శిక్షణ శిబిరం నిర్ణయాలను పత్రికలవారికి వెల్లడిస్తున్న సమయంలో శ్రీ వెంకటనారాయణ ఒక పత్రిక సమావేశమిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను కాంగ్రెస్‌వాదు లెవ్వరూ బలపరిచడానికి వీలు లేదని అన్నారు

రాష్ట్రంలో బీహార్ తరహా ఉద్యమం ప్రారంభం కావాలని శ్రీ తిమ్మారెడ్డి పాలకొల్లు స్వాతంత్ర్య సమరయోధుల సభలో అన్న విషయాన్ని ప్రస్తావిస్తూ శ్రీ తిమ్మారెడ్డి ఎ.ఐ.సి.సి. సభ్యుడుగనుక కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆయనపై చర్య తీసుకోవలసి ఉంటుందని అన్నారు

పాలకొల్లు సభ జనసంఘం, సి. పి. ఐ, సి. పి. ఎం., సర్వోదయ శక్తులతోసహా అన్ని పక్షాలు కలిసి ఏర్పాటు చేసింది గవర్నరుగారికి హాజరవడం కావ్యకాదని తాను కూడా చెప్పినట్లు శ్రీ వెంకటనారాయణ చెప్పారు.

పాలకొల్లు సభ తీర్మానాలు గురించి తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం తన అధ్యక్షతలో జరిగిన ఒక సభా సమాధానాన్ని ఏర్పాటు చేసినదని, ఆ సంగం స్వాతంత్ర్యయోధుల సందేశ వ్యవహారాలు తూ సున్నదని, స్వాతంత్ర్యయోధులకు జరిపిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సౌకర్యాలు కల్పించినదని అన్నారు. మరికొన్ని అంశాలపై పరిశీలన జరుగుతున్నదని తూడా అన్నారు.

పార్టీలో ఐక్యతను కాపాడటానికి యావత్ప్రయత్నం చేయడంలేదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ మదన్ మోహన్ చేసిన విమర్శ గురించి ప్రస్తావించగా "ఆ పెద్దమనిషి గడచిన 18 నెలల్లో పక్షం లంచడ. కాని, తను మళ్ళీ అధికారంలోకి రావడం కూడా అర్థంకాక ఇలా అంటూ ఉండవచ్చు" అని శ్రీ వెంకటనారాయణ అన్నారు.

"ఆయన చేసిన అభిప్రాయమైన ప్రకటన మాని తాను అర్థంకాక, దిగ్భ్రాంతి కూడా కలిగాయి" అని అన్నారు.

బీహార్ సమస్యపై నేడు తిరిగి ఉన్నత స్థాయి సమాలోచనలు

న్యూఢిల్లీ జనవరి 10 (పి. టి. ఐ)

బీహార్ రాజకీయవ్యవస్థగురించి ఉన్నత స్థాయి సమావేశంలో నేడిక్కడ తిరిగి సమాలోచనలు జరిగాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ పి సి.సి అధ్యక్షుడు శ్రీ కేదార్ పాండేతో మొదట జరిపి తర్వాత త్రయంగా చర్చలు జరిపారు.

శ్రీ కేసరి పోలీసులతో మంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రాతో కూడా చర్చలు జరిపారు.

సి.బి.ఐ ప్రధాన అధికారి సేన్ సమస్తిపూర్ చేరిక

సమస్తిపూర్, జనవరి 10 (పి.టి.ఐ)

సి.బి.ఐ ప్రధానాధికారి శ్రీ డి సేన్ న్యూఢిల్లీనుండి నేడిక్కడికి విమానంలో చేరుకున్నారు

శ్రీ ఎల్. ఎన్. మిశ్రా హత్యకు కారణమైన బాంబు పేలుడుపై స్థానిక విచారణ జరుపడానికి ఆయన ఇక్కడికి వచ్చారు

బాంబు పేలుడులో మరణించిన ఒక రెల్వే ఉద్యోగి శ్రీ జార్ కె పి. గోర్డ రేలి ఆర్థికాలు తీసిన తూటివల్ల ఆయన కుడి కాలు తెగిపడి సిట్టు తెలుస్తున్నది

నేడు నగరానికి ప్రధాని ఇందిర, జగజీవన్‌రామ్ రాక

(ఆంధ్రభూమి విలేకరి)
హైదరాబాద్, జనవరి 10

ఈ నెల 26 కిలోమీటర్ల దూరంలోగల పటాన్‌చెరువులో శనివారం ఉదయం 10.30 సమయానికి సంక్ర పాఠాల పంపిణీ అంతర్జాతీయ పరిశోధనాసంస్థ భవనానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ శంకుస్థాపన చేస్తారు

బేగంపేట విమానాశ్రయానికి ఆమె ఉదయం 9.30 గంటలకు వస్తారు పటాన్‌చెరువులో పంట పాఠాల పంపిణీ పరిశోధనా సంస్థ భవనానికి శంకుస్థాపన చేసినతర్వాత మధ్యాహ్నం 12.05 గంటలకు మంగళూరు వెళతారు

శనివారం ఉదయం దాదాపుండి ఇక్కడికి నల్గొండ వ్యవసాయమంత్రి జగజీవన్ రామ్ రాత్రంతా నగరంలో మకాం మూడు గంటలకు మెట్రోల సంరక్షణ కేంద్ర శిక్షణాసంస్థ భవనానికి శంకుస్థాపన చేస్తారు

ఉదయం 10.30 గంటలకు జాతీయ సంస్థ రాష్ట్రీయాల 87వ వార్షిక సమావేశానికి శ్రీ జగజీవన్‌రాం ప్రారంభోత్సవం జరుపుతారు

ఆదివారంనాడు శ్రీ జగజీవన్ రామ్ తొలుతగా వెళ్ళుతారు.

దేవాదాయ శాఖ మంత్రి సాగి సూర్యనారాయణరాజు రాజీనామా?

హైదరాబాద్ జనవరి 10 (పి. టి. ఐ)

ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణ రాజు తన మంత్రి పదవికి రాజీనామా సమర్పించినట్లు వదంతులు తెలియవచ్చినవి.

శ్రీ సూర్యనారాయణరాజు తన రాజీనామాను నిన్న నాగార్జునసాగరు శిక్షణ శిబిరంలో ముఖ్యమంత్రికి అందజేసినట్లు తెలిసింది

తొలుతగా పదవీచ్యుతులైన మంత్రి శ్రీ కాకాని శ్రీరామమూర్తి అనుయాయులు తమ పదవీచ్యుతి అన్యాయమని ఆరోపిస్తూ దేవాదాయ శాఖ మంత్రి సూర్యనారాయణరాజు తమకు సహకరించినట్లు చెబుతున్నారు శ్రీ శ్రీరామమూర్తి అనుయాయులు శ్రీ రాజు ఒకే జిల్లావారైన విశాఖపట్నం జిల్లాకు చెందినవారు.

శ్రీ సూర్యనారాయణరాజు గారి సొంత జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉన్నప్పుడు పి. వి. సి. కార్యాలయానికి చెందిన శేషు నిర్మాణరు అమ్మేశారన్నది ఆయనపై వచ్చిన ఆరోపణపై ఆరోపణతో ఊరుకున్న విచారణను పి సి సి. అధ్యక్షునికి అప్పజెప్పగా ఆయన దానిని ముఖ్యమంత్రికి అప్పజెప్పారు

ముఖ్యమంత్రి ఆ విచారణ పై శ్రీ సూర్యనారాయణరాజు అభిప్రాయాన్ని కోరినట్లు తెలియవచ్చినది

దానికి బదులుగా శ్రీ రాజు ఆరోపణలపై ఆరోపణలు చేయడం ప్రారంభించారు. ఆరోపణలు రుజువైతే మంత్రి పదవినుండేగాక అసెంబ్లీనుండికూడా వైదొలగగలనని పార్టీ అధ్యక్షుడికి తెలియజేస్తానని అన్నారు.

ఇదంతా జరిగిన తర్వాత సోమవారం నాడు పదవికి రాజీనామా సమర్పించినట్లు శ్రీ సూర్యనారాయణరాజు కడప పర్యటిస్తున్న శ్రీ రాజీవ్‌గాంధీకి తెలియజేసినట్లు తెలుస్తున్నది

నాగార్జునసాగరు శిబిరంలో ముఖ్యమంత్రితో మాట్లాడినప్పుడుకూడా శ్రీ రాజు ఈ విషయం గురించి చెప్పినట్లు తెలుస్తున్నది.

భారతీయ సందాన భాషగా హిందీ అభివృద్ధికి కృషి

నాగపూర్‌లో ప్రపంచ హిందీ సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని సలహా

నాగపూర్, జనవరి 10 (పి టి ఐ)

హిందీని పరభాషగాను, సుదర్శనాన్నాంగాను, ప్రపంచ ప్రజలందరికి అవసరాలకు ఉపయోగపడేదిగాను మార్చాలంటాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు కోరారు.

వార్ధారాష్ట్రభాషా ప్రచారసమితి ఏర్పాటు చేసిన ప్రపంచ హిందీ సదస్సును ప్రధాని ప్రారంభోత్సవం చేశారు.

ఇతర భారతీయ భాషలమంటి హిందీలో విలీనమవుతే అధికంగా పదజాలాన్ని తీసుకోవాలని అప్పుడే దేశంలోని హిందీయేతర ప్రజలు హిందీని స్వచ్ఛందంగా స్వీకరించగలరని హిందీని ఆదరించగా అభివృద్ధిపరచడానికి అంతర్జాతీయస్థాయిని తీసుకోవాలన్నారు. ప్రధాని అభిప్రాయపడి పాయారు. భారత రాష్ట్రాలగం గుర్తించిన అన్నిదేశభాషలు జాతీయ భాషలే, వీటిని బాగా అభివృద్ధిపరచవలసిన అవసరతకంటే దేశ ప్రజలు ఎక్కువ మంది హిందీని అర్థంచేసుకుంటారు కాబట్టి దానిని సందానభాషగా అభివృద్ధి పరచాలి. హిందీని సందాన భాషగా వినియోగించడం తమపై హిందీని రుద్దుతారనే భయం వంటి పోలు దేశపు కొన్ని ప్రాంతాల ప్రజలలో ఉన్నాయని అది అనుమానాలకు సందేహాలకు కావు ఉండరాదని ప్రధానికోరారు. హిందీ మాట్లాడేవారు ఇతర భాషలవారి అనుమానాలను దూరంచేసి వారిలో విశ్వాసాన్ని కలిగించాలని వారి అనుమానాలు నిరాధారాలని తేల్చాలని అన్నిరకాలసంబంధిత శాఖలవారు హిందీ జయటనకాలని అన్నారు.

భారతదేశం బహుభాషలు, విన్న మత సంకుల దేశమని ఒక భాష తీసి ఒక మతం ఇతర భాషల మతాలపై ప్రాబల్యాన్ని సహించరాదని సందాన భాషగా హిందీని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాని భారత ఖండం కేవలం ఏదికార పోషకత్వంవల్ల బలపడి అభివృద్ధి చెందలేదని, హిందీ ఎటిఅధికార పోషకత్వంలేకుండానే ఇంతకాలంగా అభివృద్ధి చెందుతూ వచ్చిందని సూర్‌దాస్ తులసీదాసులకు ఎవరి ఆదరణ పోషకత్వం ఉండెనని ప్రధాని ప్రశ్నించారు

తీసికట్టు వివిధ వ్యాపారాలలో కలిపి ప్రజలు అనగా రాజకీయజీవులు, వ్యాపారస్థులు, సైంటిస్టులు ఈ భావన అధికంగా ఉపయోగించడంవల్ల పరిస్థితి బాగలదని అని, అవసరాలకు ఉపయోగపడే భాషగా హిందీని అభివృద్ధిపరచాలని ప్రధాని కోరారు.

ప్రజల అవసరాలు ఆకాంక్షలను హిందీ దర్పణం కావాలని హిందీలో కత్తి పాత్రం కావాలనేకంటే డిజిటల్ సాంకేతిక విధానాలపై హిందీలో తక్కువ గ్రంథాలున్నాయని ఈ లోటును త్వరగా పూరించాలని మౌలికమైన రచనలు హిందీలో రావాలని ఆమె కోరారు.

అధునిక శిక్షణాశిక్షణ సౌకర్యాల వల్ల ప్రపంచం రోజు రోజుకూ చిన్నదవుతున్నదని సన్నిహితమవుతున్నదని మన దేశంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు జాతీయభాష అయిన హిందీని అంతర్జాతీయభాష అయిన ఇంగ్లీషును నేర్చుకోవాలని ఇదేమంత కష్టమైన విషయంకాదని చెప్పుదేశాలలో విద్యార్థులకు నిర్బంధంగా పలుభాషలు నేర్చుతారని ఆమె అన్నారు.

ప్రధాని పదిహేను నిముషాలసేపు ప్రసంగించారు. హిందీకి ముప్పుందు ఇజ్జత్ కవివ్యక్తిస్థిరపడి మన ఉన్నారు హిందీ నిస్సందేహంగా ప్రపంచపు గొప్ప భాషలలో ఒకటని ఈ సదస్సును ఏర్పరచిన వారిని ప్రశంసించారు. ఈ సదస్సుకు విదేశాల ప్రతినిధులు కూడా హాజరవుతున్నారు.

ఈ సదస్సుకు మారిషస్ ప్రధాని శ్రీ శివసాగర్ రామ్‌గులామ్ అధ్యక్షత వహించారు.

27 విదేశాల నుండి 18 మంది ప్రతినిధులు మనదేశంలోని వివిధ భాగాలనుండి రెండువేల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. మహారాష్ట్ర గవర్నర్ అలియావర్‌జంగ్, కేంద్రమంత్రులు డాక్టర్ కరణ్‌సింగ్, ఉమాపతి త్రిపాఠి పలువురు పార్లమెంటుసభ్యులు ఈ పారిశ్రామిక సమావేశానికి హాజరయినారు

నాగపూర్ విశ్వవిద్యాలయ మైదానంలో నాలుగు రోజులపాటు ఈ సదస్సును ఏర్పాటు చేశారు

ప్రపంచ నాలుగవ ప్రధాన భాషలలో హిందీ ఒకటి

ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన మారిషస్ ప్రధాని శివసాగర్‌రామ్ గులామ్

(మిగతా శివ పేజీలో)

ఎస్.ఎస్. గుప్త కాలధర్మం

(ఆంధ్రభూమి విలేకరి)
హైదరాబాద్ జనవరి 10

రాష్ట్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఎస్ ఎస్ గుప్త నిన్నటి రాత్రి మరణించారు ఆయనకు ఎనభయ్ సంవత్సరాలు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు సంతానం కుమార్తెలు. ఉన్నారు

నేడు మధ్యాహ్నం పురానాపూల్ స్మశానవాటికలో అంత్యక్రియలు జరిగినవి

స్మశానవాటికలో ఉరకలెత్తుతున్నవారి కారణం సంస్మరణ, పార్థివదేహం ఉన్నంతసేపు విద్యార్థులు పంపిణీలు ఉపన్యాసాలు పలువురు సంతాప సందేశాలలో సత్యనారాయణ మృతి పట్ల సంతాపం వ్యక్తపరచారు నేడు మూసీ కన్నీరు

ఎన్నికల పర్యవేక్షణకు అఖిలపక్ష కమిషన్

పి. సుందరయ్య సూచన

కడప, జనవరి 10 (పి టి ఐ)

దేశంలో ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణకు అఖిలపక్ష కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సమ్యావిదు సారథి ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య విన్నవించారు అన్నారు

లోక్‌సభకు అకస్మికంగా ఎన్నికలు జరుగవచ్చునని ఇటీవలి సూచనలు వెలువడుతున్నాయని ఆయన ప్రజలందరూ దేశంలో ఎన్నికలు న్యాయంగా జరగడానికి వీలుగా అఖిలపక్ష కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రజాస్వామ్య తమమక పార్టీలన్నీ కోరాలని అన్నారు.

నిన్నటిలో ఏక పక్షీయతకన్న ప్రధానికి బదులుగా ఇటువంటి నిష్పాక్షిక పరిశీలకులను ఏర్పాటు చేయడం మంచిదని ఆయన అన్నారు

స్వాతంత్ర్య యోధుల అడ్‌హాక్ కమిటి ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 10 (పి.టి.ఐ)

అఖిల భారత స్వాతంత్ర్యయోధుల సమితి అధ్యక్షులు శంకర్‌దయాళ్ ఆంధ్రప్రదేశ్‌కు ఇరువదిమంది సభ్యులతో ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుచేశారు

ఫిబ్రవరి నెలలో జిల్లాలలోను రాష్ట్రాలలో అఖిల భారత సమితి అధ్యక్షులు ఎన్నికలు జరుపుతారు అధ్యక్షులు ఎన్నికలు జరుపుతారు ఆంధ్రప్రదేశ్‌కు ఈ కమిటిని ఏర్పాటు చేయవలసిన అవసరాలు ఏర్పడినందున శ్రీ శంకర్‌దయాళ్ ఒక సంకలనలోఅధికారులను ఈ అడ్‌హాక్ కమిటి కన్వీనర్‌గా శ్రీ వి. ఎల్. సుందరరావు నియమించారు.

అజాత నాగాలకు విజోల్ హెచ్చరిక

షిలాంగ్, జనవరి 10 (పి టి ఐ)

పశ్చిమాసియాకు లొంగిపోయి పాకిస్థాన్ జీవనం పొగిండజానికి ఇష్టపడని అజాత నాగాలకు పరుత్వం పునరాలోచించి తిరిగి వస్తుందని నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ విజోల్ నాగానం చెప్పారు.

గ్రామాలలో నివసించేవారికి ప్రభుత్వం పూర్తిరక్షణ ఇస్తుందని, ఐతే భవిష్యత్తు నాగాలకు ఎవరైనా సహాయంచేసే పక్షంలో ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని పార్టీ రహస్య ముఖ్యమంత్రి పి న్న కొహిమాలో ఒక పత్రిక వారి చేశారు

ఇగా విద్రోహుల ప్రతాపం పాంపోలు జాతికి అవకాశంగల మార్గాలలో ముఖ్యమంత్రి గతవారం పేర్కొనలేదు. తగు కలుడిట్టాలు తీసారు

పాలస్తీనా విమోచన ఉద్యమ సంస్థకు ఇండియా గుర్తింపు

న్యూఢిల్లీ, జనవరి 10 (పి టి ఐ)

పాలస్తీనా విమోచనోద్యమ సంస్థ (పి. ఎల్. ఓ.) ను భారత ప్రభుత్వం గుర్తించినట్లు నేడిక్కడ అధికారికంగా తెలియవచ్చినది.

ఈ సంస్థ త్వరలోనే న్యూఢిల్లీలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తున్నది

అందుకు సంబంధించిన ఒప్పందంపై త్వరలో సంతకాలు జరిగాయి.

ఇంజనీర్ల సభకు నేడు జగజీవనరామ్ ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 10

నగరంలోని ఇంజనీర్ల సంస్థ (ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్) వార్షిక సర్వసభ్య సమావేశాన్ని కేంద్ర వ్యవసాయ నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ జగజీవనరామ్ ఈ నెల 11 వ తేదీ ఉదయం 10 గంటల 30 నిముషములకు ప్రారంభిస్తారు. కిరణ్ బాదులోని ఈ సంస్థ భవనంలో జరిగే ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకార్యదర్శులు డాక్టరు పి కృష్ణప్పారావు ప్రధానోపన్యాసం ఇస్తారు.

పోలీస్ శకటం ప్రమాదంలో ముగ్గురిమృతి 19 మందికి గాయాలు

వారణాసి, జనవరి 10 (పి టి ఐ)

రాష్ట్రసాయుధ పోలీసు దళానికి చెందిన ఒక మోటార్ శకటం నిన్న రాత్రి అదుపాలో లేకపోవడంతో రోడ్డుపై పడిపోవడంతో ముగ్గురు కానిస్టేబుల్స్ మరణించారు. 19 మంది గాయపడినారు వారణాసికి 64 కిలోమీటరదూరంలో ఈ సంఘటన జరిగింది వారణాసి రేంజ్ డిప్యూటీ ఐజి పి కె సి శ్రీ వాస్తవ పత్రికా ప్రతినిధులకు ఈ సమాచారం తెలిపారు

అలహాబాద్‌నుండి ఒక బస్సు వెళుతున్న ఒక మోటారు శకటం లో 22 మంది ఎక్కి వున్నారు ఒక బస్సుని ప్రమాదస్థలిలోనే తప్పించుకోడు మిగిలిన వారు తీవ్రగాయాలు పొందారు వారిని రామ్‌నగర్ ఆస్పత్రిలో చేర్చారు మరికొందరు తేలికగాయాలు పొందారు నష్టం రూపాయల కొద్దీ ఉండవచ్చునని అంచనా వేస్తున్నారని శ్రీ వాస్తవ తెలిపారు

రిజర్వు బ్యాంకు అధికారుల ఆందోళన

మూకుమ్మడి సెలవుపెట్టి పని స్థంభన

న్యూఢిల్లీ, జనవరి 10 (పి.టి.ఐ)

రిజర్వుబ్యాంకు అధికారులు తమ కోర్కెల సాధనకై మూకుమ్మడిగా నేడు కాజువల్ సెలవు పెట్టినందునదేశపు వివిధ ప్రాంతాలలోగల రిజర్వుబ్యాంకు కార్యాలయాలలో పనిస్థంభించిపోయింది

బొంబాయిలో రిజర్వుబ్యాంకుఅధికారులు అధికారుల అక్రమాలపై సెలవు పెట్టినందున క్రియాలంగా పనిపూర్తి స్థంభించిపోయిందని బ్యాంకు వర్గాలవారి తెలిపారు

కలకత్తా, న్యూఢిల్లీ, చండీగఢ్, జబల్‌పూర్, పాట్నా, హైదరాబాద్, తదితర స్థలాలలోగల రిజర్వు బ్యాంకు శాఖలలో కూడా అధికారులు కాజువల్ సెలవుపెట్టినందుని బ్యాంకు కార్యకలాపాలు స్థంభించిపోయినట్లు వార్తలు అందాయి.

రిలీలో రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ ఒక కార్యోన్నతాధికారి తమ పదవీకాలం పొడిగించడం కోసం ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు.

వేతనాల వ్యవస్థలోని లోపాలను సవరించడంలో రిజర్వుబ్యాంకు యాజమాన్యం జాప్యంచేసినందుకు నిరసనగా మేనేజ్ బ్యాంకులోని వివిధశాఖల ఎగ్జిక్యూటివ్‌లతోసహా 96 శాతం అధికారులు సెలవు పెట్టినట్లు సమాచారం. ఆరుగురు వ్యక్తులు తప్ప అందరూ సెలవు పెట్టినట్లు తెలుస్తున్నాయి -పీటిఐ

హైదరాబాద్ మీదుగా నేడు రాష్ట్రపతి మద్రాస్ ప్రయాణం

(ఆంధ్రభూమి విలేకరి)
హైదరాబాద్ జనవరి 10

రాష్ట్రపతి వి. వి. గిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రిక్షా కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష

పంచాంగం

శనివారం - జనవరి 11

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర మార్గశిర కృష్ణ చతుర్థశి మధ్యాహ్నం గం. 2-23 నిం॥ వరకు తదుపరి అమావాస్య. మూల ఉదయం గం. 10-49 నిం॥ వరకు. తర్వాత పూర్వాషాఢ వర్జ్యం ఉదయం గం. 9-05 నిం॥ నుండి గం. 10-49 నిం॥ వరకు మంగళ రాత్రి గం. 9-19 నిం॥ నుండి గం. 11-04 నిం॥ వరకు.

దినమంతయు సర్వసాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభముకాదు.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు కొనుగోలు చేయుటకూ, విహారంగ సభలకూ శుభముకాదు.

వ్యాపారరంగం:- వెండి బంగారములు సాధారణం. క్షేర్ధర తగ్గును. నూనెలు, నూనె గింజలు, వస్త్ర, జనవరి యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శనివారం, జనవరి 11

ఏకమేడల ప్రణాళిక

1975-76 సాంవత్సరిక ప్రణాళికకు కేటాయింపులను నడుస్తున్న సంవత్సరంకంటే ఎక్కువ చేయడం అసాధ్యమని కేంద్రప్రభుత్వం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ఇంకొకసారి తెలియచేసినదట:- 750 కోట్ల రూపాయలకంటె ఒక్కపైసా కూడా ఎక్కువ ఆశించడానికి వీలులేదట:- వనరులకు అసలే ఇరకాటంగా ఉన్నది కనుక రాష్ట్రాలకు అదనపు సహాయం లభించబోదని ప్లానింగ్ కమిషన్ కొత్త డెప్యూటి చైర్మన్ శ్రీ పి ఎన్. హక్సర్ గారు మొన్న ఢిల్లీలో కర్ణాటక ముఖ్యమంత్రికి స్పష్టం చేసారట:- వివిధరాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో చర్చలు కొనసాగుతున్నాయి:- అవి ముగిసిన పిమ్మట అంతిమ నిర్ణయాలు తెలుస్తాయట:- ప్రణాళికాసంఘం అంటూ ఒకటి ఉన్నది కనుక, తన ఉనికినిసమర్థించుకోవడానికి ఇలా అనంతంగా చర్చలు సాగిస్తూ ఉంటుంది:- వాటి గురించిన సారాంశాలుపత్రికలు యదావిధిగా ప్రచురిస్తూ ఉంటాయి:- ప్రణాళికపట్ల ప్రజలకు విశ్వాసం హరించి చిరకాలం అయినది:- కేటాయింపుల వివరాలు మాత్రం వందలవేల కోట్లరూపాయలలెక్కలో ప్రచురితమౌతూఉంటాయి:- అవన్నీ కేవలం ఊహా జగత్తుకు సంబంధించినవి:- ప్రజలకుఅరచేతిలో వైకుంఠం చూపించడం పాలకులకు ఒక విలాసం:- గుమ్మరించే అంకెలకు అర్థం పర్థం లేదని ప్రజలు ఏనాడో గ్రహించారు.

అంచేత 1975-76 సంవత్సరానికి పెట్టుబడి పెంచే అవకాశం లేదని చెప్పడం కేవలంలాంఛనం:- అదనపు మొత్తంఅక్కరలేదు:- కనీసం నడుస్తున్న సంవత్సరానికి కేటాయించినంతైనా కేంద్రం పెట్టుబడి పెట్టగలుగుతుందా? రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి సూటిగా ఒకమాట చెప్పాలి:- "అయ్యా అదనపు పెట్టుబడి సంగతి దేముడెరుగు ప్రస్తుతం కేటాయించిన మొత్తాలనైనా మీరు విడుదల చేసి బాగ్దాదాన్ని నెరవేర్చుకోండి:-" కేంద్రం రంగు అప్పుడుబయటపడుతుంది:- అదనపు పైసలు అటుంచి లోగడ అనునున్న పైసా ఇచ్చే శక్తి కూడా కేంద్రానికిలేదు:- వచ్చే ఏప్రిలరిలో బడ్జెట్ లోటు అయిదువందల కోట్ల రూపాయలదాకా పెరుగవచ్చును:- దాన్ని ఎలా భర్తీ చేయాలో తెలియక ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంద్వారా ఇప్పటి నుండి బెంగపెట్టుకున్నారు:- ప్రజలమీద అదనపు పన్నులు వేయడం ఒక్కటే మార్గం:- ఇలాంటి పరిస్థితులలో ప్రణాళిక పేకమేడలు కట్టడం కేవలం కాలక్షేపంకాక మరేమిటి:- ఐదవ ప్రణాళికఏనాడో చతికిలపడినది:- ద్వారకాప్రసాద్ ధార్ గారి హయాములో ప్రణాళిక అనేది నగుబాటుపాలైనది:- ప్రణాళికాశాఖను ప్రధానమంత్రి తీసుకొని ప్రణాళికా సంఘం డెప్యూటి చైర్మన్‌గా శ్రీహక్సర్ గారిని నియమించారు:- అనగా ఇంతకాలానికి ప్రణాళికను మంత్రిమండలిపర్యవేక్షణనుండి తప్పించారు:- హక్సర్ గారు మంత్రి మండలికాక ప్రధానికే బాధ్యులు:- ఇంత పెద్ద పాలసీ మార్పువచ్చినా ప్రజలు ఆసక్తి చూపలేదు:- ప్రణాళిక అనేదే కుందేటి కొమ్మువలె తయారైనాక పాలసీ మార్పులకు ప్రత్యేక ప్రాముఖ్యమేదీ ఉండదు:- హక్సర్ గారు మేధావి దసాధారణులని, గజకర్ణ గోకర్ణ టక్కుటమారాది విద్యలన్నీ తెలుసునని బారి ప్రచారం జరుగుతున్నది:- ఆయనకు పూర్వం ఆ పదవి నిర్వహించిన వారందరినీ అదే విధంగాఅభివర్ణించారు:- ఇంతకూ హక్సర్ గారు మేధావికావచ్చును కాని ఐంద్రజాలికుడు కాదు కదా!

ప్రణాళికలవైఫల్యానికిబీజాలు వాటినిర్వహణా పద్ధతిలోనే ఉన్నాయి:- మన జాతీయ పరిస్థితులకు జీవనవిధానానికి ప్రజల సంస్కృతికేపూర్తిగా చుక్కెదురైన పాశ్చాత్య సిద్ధాంతాలను అరువు తెచ్చుకోవడంవల్లనే వ్యవహారం బెడిసి కొట్టినది:- వందల వేల కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టి నిర్వహించిన ప్రణాళికలు ధనిక వర్గాలకు మాత్రమే కల్పవృక్షాలుగా పరిణమించాయి:- పేదల్ని మరింత దరిద్రులను చేశాయి:- ఐనాసరే ప్లానింగ్ విధానాన్ని మూల వేళ్ళనుండి మార్చడానికి కేంద్రం అంగీకరించడంలేదు:- దేశ జనాభాలో 40శాతంప్రజలు ఒక్కపూట తిండికి కూడా లేకండా అలమటిస్తున్న దరిద్రనారాయణ దేశంలో ఆర్థికాభివృద్ధి అంటే అర్థం ఓం ప్రథమం ప్రజలందరికీ సరిపడే ఆహారాన్ని ఉత్పత్తి చేయడం:- వ్యవసాయ రంగాన్ని సవతితల్లి ప్రేమతోచూస్తూ మన ప్రణాళికాకర్తలు భారీ పరిశ్రమలమీద దృష్టి కేంద్రీకరించినంత కాలం ప్రణాళికలు ఆర్థిక ప్రగతికాక ఆర్థిక దుర్గతికి తోడ్పడతాయి.

"ఆళ్ళపాడు కొట్లాటలో గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

ఖమ్మం జిల్లాలోని ఆళ్లపాడులో 25 మంది కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీఅల్లిక కిష్టయ్య అనే కాంగ్రెస్ సభ్యునిపై మరో ఇద్దరిపై గత నెల 26న దాడి జరిపి కొట్టిన ఫలితంగా శ్రీకిష్టయ్య తీవ్రంగా గాయపడి గత బుధవారంనాడు ఖమ్మం ఆస్పత్రిలో మరణించారు.

శ్రీ అల్లిక కిష్టయ్య తనకులస్థుల్ని కమ్యూనిస్టుపార్టీలో చేరకుండా నివారిస్తున్నాడనే ద్వేషంతో కమ్యూనిస్టు సభ్యులు అతనిపై దాడి జరిపినట్టు తెలుస్తున్నది

దాడి జరిగిన తర్వాత కొద్దిపేపట్లోనే పోలీసులు అసలాసికి వచ్చి ఆ 25మందినీ అరెస్టు చేశారు.

కంటోన్మెంట్‌లో నేడు క్రీడాకారుల సమావేశం

సికిందరాబాద్, జనవరి 10

కంటోన్మెంట్ ప్రాంతంలో ఆటల మైదానాల ఏర్పాటు, క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడారంగం అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై చర్చించడానికి 11వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు మడ్‌ఫోర్డ్‌లో సమావేశం జరుగుతుంది. టూరిజం శాఖా మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఈ సమావేశంలో పాల్గొంటారని ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని క్రీడాభిమానులను క్రీడాకారులకు కంటోన్మెంటు సభ్యుడు శ్రీ జి. ఎం. అంజయ్య విజ్ఞప్తి చేసారు

సికిందరాబాద్‌లో నేత్ర చికిత్సాశిబిరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

సికిందరాబాద్‌లో ఈ నెల ఆరు వారంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరాన్ని ఏర్పాటు చేస్తారు. సికిందరాబాద్ ప్రాంతంలోని అర్హులైన బీదవారికి ఉచితంగా కంట్లకళ్ళాన్ని ఇస్తారు. ఈశిబిరాన్ని పటాన్‌చెరువు ధ్రి ప్రాంతాలకు సికిందరాబాద్ లయన్స్‌క్లబ్ ఏర్పాటు చేసున్నది. ఈ ప్రాంతాలలో సికిందరాబాద్ డివిజన్ న. 11 వారులు అనగా బన్సిలాల్‌పేట, బోయిగూడా, శ్రీనివాస్‌పూర్ పద్మారావునగర్, చిలకలగూడా సీతాఫల్‌మండి, న్యూఆలోక్‌నగర్, పార్సిగుట్ట వస్తాయి.

ఐదుగురు తెలుగు రచయితలకు సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నేడు ఐదుగురు ప్రముఖ తెలుగు రచయితలు ఒక సంస్కృతవిద్వాంసునిసన్మానించింది.

అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బి. గోపాలరెడ్డి నేడు సారస్వత పరిషత్ ఆవరణలో జరిగిన అకాడమీ వార్షిక సభలో ఈ దిగువ వారికి బహుమతి ప్రదానం చేశారు: కీ॥శే॥ నార్ల చిరంజీవి (నాటకం) ఇందగడ్డి హనుమచ్ఛాస్త్రి (సాహిత్య విమర్శ) డాక్టర్ అరిపిరాల విశ్వం (కవిత్వం) ఇల్లెందలసరస్వతీదేవి (ఉత్తమ రచయిత్రి) పి. కె. డోంగేశాస్త్రి (సంస్కృత విద్వాంసులు).

అకాడమీ విశిష్ట సభ్యత్వాన్ని శ్రీవెంపరాల సూర్యనారాయణ శాస్త్రికి ఇచ్చారు ఆయనను సన్మానించారు

డాక్టర్ బోయి భీమన్న కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ పి. వి. నరసింహారావు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పదాధికారులుగా ఎన్నికైన సందర్భంగా విజేతవర్గపు మైదానంలో జరిగిన స్వాగత సభలో ప్రసంగిస్తున్న దృశ్యం, శ్రీ డి. జి. బిందూ, ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ సి. జగన్నాథరావు పక్కనుల ముందువరుసలో వున్నారు.

పరిశోధనలు సాగించాలని ఆయుర్వేద పండితులకు ఆరోగ్యమంత్రి విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 10 (పి.టి.ఐ)

ఆయుర్వేదంలో గల పరిశోధనలుసల్పి పూర్వం తమపద్ధతికగల ఔన్నత్యాన్నితిరిగి సాధించాలని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కె. రాజమలు ఆయుర్వేద వైద్యులకు పండితులకు విజ్ఞప్తి చేసారు

శ్రీ రాజమలు నేడు ఇక్కడ ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తూ పై విధంగా విజ్ఞప్తి చేసారు. రోగాలను నిర్మూలించగల మంచి ఔషధాలను పొమాన్యునికి అందుబాటులో ఉండేంత చౌకగా తయారు చేయాలని ఈ సందర్భంలో ఇక్కడ సమావేశమైన వైద్యులను ఆయన కోరారు.

ఆయుర్వేదం అల్లోపతితోసహా ఏ వైద్య విధానంలోనూ ఇంతవరకు చికిత్స లేని పెక్కు వ్యాధులున్నాయని శ్రీరాజమలు చెబుతూ ఇటువంటి వ్యాధులకు చికిత్స కనుగొనడానికి గట్టి పరిశోధన చేయాలని ఆయుర్వేద పండితులకు విజ్ఞప్తి చేసారు.

ప్రతివాద భయంకర శఠగోపాచార్య తన అధ్యక్షోపన్యాసంలో ఆయుర్వేద వైద్యవిధానం అభివృద్ధికిగల అవకాశాలను వివరించారు.

ప్రాచీనమైన ఈవైద్యవిధానాన్ని ప్రభుత్వం గుర్తించినదికాని తగినన్ని నిధులు మాత్రం ఇవ్వలేదని ఆయన అన్నారు.

ఆయుర్వేద వైద్యకళాశాలలో ప్రవేశ నియమాలు, పాఠ్యాంశాలు, తదితర విషయాల్లో మార్పులు చేయాలని శ్రీ శఠగోపాచార్య సూచించారు.

పాఠశాలల్లో ప్రతిభావంతులు కేంద్రంలో సుశిక్షితులయిన వైద్యులతో 20 వసతుల ఆస్పత్రులను వెంకటాద్రిపురానికి ఆంధ్రా ఆయుర్వేదపరిషత్ ఒక పథకాన్నిరూపొందించిందని ఆయన ఈ సందర్భంలోచెప్పారు.

పెద్దపల్లిలో లారీ ఢీకొని విద్యార్థిమృతి

పెద్దపల్లి, జనవరి 10

పెద్దపల్లిలో ఈనెల 8వ తేదీన పి. గంగారామ్ అనే ఐ.టి.ఐ విద్యార్థిని లారీ ఢీకొనగా అతడు అక్కడికక్కడే మరణించాడు. ఈ ప్రమాదంలో గాయపడిన వారి అనే మరోవిద్యార్థిని ఆస్పత్రిలో చేర్చారు

లారీడ్రైవరును అరెస్టుచేశారు. పెద్దపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాలరాజు ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతున్నది

దివి తాలూకాలో ఒకరి హత్య

మచిలీపట్టణం జనవరి 10 (పి.టి.ఐ)

దివితాలూకా దిద్దూరు గ్రామానికి కొలుసుబ్బారావు (85)ను గత సోమవారం ఇక్కడికి సమీపంలోని మేకావారిపాలెం వద్ద చంపారు. అయనతల నరికి దేహాన్ని సమీపంలో పారివేశారు మంగళవారం నాడు పోలీసులకు తల మొండెం దొరికింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఖమ్మంలో దాశరథికి సన్మానం

ఖమ్మం, జనవరి 10 (పి.టి.ఐ)

శ్రీయుతులు వెలుదండ గోపాలరెడ్డి విఖ్యాతకవి దాశరథి కృష్ణమాచార్యకు ఖమ్మం అస్సుకాలేజి కమిటీ కిలాలలో జరిపిన కవిసమ్మేళనంలో సన్మానించింది ప్రిన్సిపాల్ కె. వై. ఎల్. నరసింహారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. బాలకొన్ని [illegible] వీరికి ఇరిగిన సన్మానపత్రాన్ని [illegible] అధ్యక్షత వహించారు.

కూకట్‌పల్లిలో ధర్మశాలకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 10

రాజేంద్రనగర్ సమితిలోని కూకట్‌పల్లి గ్రామంలో శ్రీరామచంద్ర దేవాలయం దగ్గర నిర్మించిన ధర్మశాలకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు.

సభకు దేవాదాయశాఖ మంత్రి శ్రీ పాగిల సూర్యనారాయణరాజా అధ్యక్షత వహించారు

దేవస్థాన కమిటి అధ్యక్షుడు శ్రీ రామారావు తొలుత ముఖ్యమంత్రి పర్యటనకు స్వాగతం చెప్పారు

ముఖ్యమంత్రి సభలో ప్రసంగిస్తూ, ధర్మశాల నిర్మాణానికి విరాళాలు వసూలు చేయడంలో తగిన శ్రద్ధ చూపినందుకు గ్రామ యువజనులను అభినందించారు.

ఆంధ్రభూమి దినపత్రిక సంపాదకుడు శ్రీ గోరాశాస్త్రిగారు ఈ సభలో ప్రసంగించారు

ఉచిత వైద్య చికిత్సా కేంద్రాన్ని పాఠశాలను స్థాపించాలని ఆయన దేవస్థానం కమిటికి సూచించారు.

దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పుడుశోత్తం నాయుడు, మాజీ కమిషనర్ శ్రీ కె. వాసుదేవరావు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎమ్ తోట్రిర్పి, శాసనసభ్యుడు శ్రీ ఎన్. నారాయణ సభలో ప్రసంగించారు

శ్రీ నర్సింహులు వందన సమర్పణ చేశారు.

అంకాపూర్ సమష్టి వ్యవసాయ క్షేత్రసంస్థకు 3 లక్షలు మంజూరు

ఆదిలాబాద్, జనవరి 10

అంకాపూర్ గిరిజన సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రసంస్థకు ప్రభుత్వం 3 లక్షల 31 వేల రూపాయలను మంజూరు చేసింది.

ఈ మొత్తాన్ని క్షేత్రఅభివృద్ధికి ఖర్చు పెడుతున్నారు

ప్రభుత్వం ఈ క్షేత్రానికి సుమారు 950 ఎకరాల భూమిని ఇచ్చింది దీంలో 95 ఎకరాల విస్తీర్ణంలో జీరో పంటను సాగు చేశారు.

వచ్చే జీరోపంటకాలంలో మొత్తం విస్తీర్ణాన్ని సాగులోకి తేవాలని అనుకొంటున్నారు.

అరబ్ దేశాలకు అమెరికా బెదరింపుపై కిసింజర్‌కు ఈజిప్టు లేఖ

బీరుట్, జనవరి 10 (ఏ ఎస్.పి)

చమురు ఉత్పత్తిచేసే దేశాలమీద అమెరికా సైనిక చర్య తీసుకునే అవకాశాలపై అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్‌తో ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినట్లు వేదు ఒక ఈజిప్టు నాయకుడు వెల్లడి చేశారు

చమురు ఉత్పత్తిచేసే దేశాలు పారిశ్రామిక దేశాల కుతుజనులపై పక్షంలో అమెరికా సైనికంగా జోక్యం చేసుకొనవలసి రాగలదని డాక్టర్ కిసింజర్ గతవారం ప్రకటించడం విచారకరమని ఈ జిప్టు అధ్యక్షులు అన్వర్‌సాదత్ బీరుట్ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

టిజిటెన్‌పీక్ అనే పత్రిక డాక్టర్ కిసింజర్ ప్రకటనను ప్రచురించిన మీద ఈజిప్టు ప్రభుత్వం అయనకు ఒక లేఖ వ్రాసిందని అలేఖలోని అంశాలను తరువాత వెలడిచేస్తామని ఈజిప్టు అధ్యక్షులు తెలిపారు.

చమురు ఉత్పత్తిచేసే దేశాలపై అమెరికా సైనిక చర్యకు తలపడితే అమెరికా వెలకొల్పిన చమురు శుద్ధాగారాలను ధ్వంసం చేస్తామని సాదత్ హెచ్చరించారు

చమురు ఉత్పత్తిచేసే దేశాలపై అమెరికా సైనిక జోక్యానికి సాహసిస్తే పూర్తి అరబ్ ప్రపంచంపై దాడిగా భావించగలమని అల్జీరియా అధ్యక్షులు హౌరీబో మెదియన్ తేసిన ప్రకటనను సాదత్ ప్రస్తావిస్తూ ఆయన ప్రకటన పూర్తి సంతృప్తికరంగా లేదని అన్నారు.

పతంగీల ఎగురవేతపై నిషేధం : పోలీస్ కమిషనర్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

రోడు పబ్లిక్‌స్థలాలలో పతంగీలను ఎగురవేయడాన్ని నిషేధిస్తూ నగరపోలీసు కమిషనర్ నేడు ఉత్తర్వు జారీచేశారు. ఈ ఉత్తర్వును ఉల్లంఘించినవారు శిక్షింపబడుతారు ప్రజలు సహకరించి పతంగీల కారణంగా జరిగే ప్రమాదాల నివారణకు తోడ్పడాలని ఆయన కోరారు.

ఆహార కల్తీ నేరాలకు ముగ్గురికి శిక్షలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జనవరి 10

టి. బి. ఆస్పత్రికి కల్తీ వేరుసెనగ నూనె విక్రయించినందుకు 11వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేటు మధుసూదనరావు అనే కాంట్రాక్టరు అయన నౌకరు వెంకటయ్యకు వెరో 750రూపాయల జరిమానాను జరిమానా చెల్లించని పక్షంలో నాలుగు నెలల కఠిన శిక్షను విధించారు.

ఐదవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేటు సబ్జిమండిలో నివసించే హుసేన్‌అలి అనే అతను కల్తీ గోధుమపిండి అమ్మినందుకు అరువందల రూపాయల జరిమానా విధించారు.

జగన్నాథమిశ్రాకు జయప్రకాశ్ పరామర్శ

పాట్నా, జనవరి 10 (హి స)

సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సమస్తిపూర్ బాంబు పేలుడులో గాయపడ్డ స్వర్గీయ ఎల్. ఎన్. మిశ్రా సోదరుడు శ్రీ జగన్నాథ మిశ్రాను నిన్న ఆయన గృహంవద్ద పరామర్శించారు.

శ్రీ నారాయణ్ శ్రీ జగన్నాథ్ మిశ్రాతో 15 నిమిషాలపాటు గడిపారు. స్వర్గీయ మిశ్రా మృతిపట్ల ఆయన తమ సంతాపాన్ని తెలిపారు ఆరోగ్యం కుదుటపడిన తర్వాత తిరిగి కొద్దిరోజులలో ఆయన ను కలవగలమని శ్రీ మిశ్రాకు చెప్పారు.

డాక్టర్ చెన్నారెడ్డి అచ్చంపేట సందర్శన

అచ్చంపేట, జనవరి 10

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. చెన్నారెడ్డి ఇటీవల శ్రీశైలం వెళుతూ అచ్చంపేటకు వచ్చారు

అచ్చంపేట సమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్. గోపాలరెడ్డి ఆధ్వర్యంలో పౌరులు వివిధసమస్యలు సంగాలు ఆయనకు గన స్వాగతం చెప్పారు.

మత్తుమందిచ్చిధనికులను హత్యచేసిన ముఠాలో నలుగురికి మరణశిక్ష

మరి నలుగురికి యావజ్జీవ కారాగార శిక్ష

మద్రాసు, జనవరి 10 (పి టి ఐ.)

డ్రగ్ మర్డర్ కేసుగా ప్రపంచంలోకి వచ్చిన హత్యకేసులో సెషన్స్‌జడ్జి నలుగురికి మరణశిక్ష విధించారు మరి నలుగురికి యావజ్జీవ కారాగారశిక్ష విధించారు.

మొత్తం 9 మంది నిందితులో ఒకరు అప్రూవర్‌గా మారారు.

ఈకేసులో మొత్తం 254 మంది సాక్షులను విచారణ చేశారు. కేసువిచారణ ఆరు నెలలు జరిగింది.

ఈ నిందితులు 1969-72 మధ్య కాలములో వేర్వేరు సమయాలో వేర్వేరు చోట్ల ఇద్దరు అదికారులను చిప్పకొని తిరుగుతూ దనికులను బెదరించి తమ కార్యాలయంలో తాము అడిగే ప్రశ్నలకు జవాబివ్వాలని వెంట తీసుకొనివచ్చి వారికి మత్తు మందిచ్చి చంపేసేవి. వారిని గుర్తించని గురులుతకుండా ఎక్కడో దూరం పాతాళానికి రోడ్డు పక్కన వారి శవాలను పడవేసి రావడము చేస్తూండేవారు

యీలా యీముఠా చంపి పారవేసిన వారిలో 7 గురిని వీరు పెట్రోలు పోసి సజీవదహనం చేసి ఉగులబెట్టినట్టు చార్జిషీటులో ఆరోపణలవల్ల తెలియవస్తున్నది

మద్రాసు సి. ఐ. డి. అధికారులుపీరితో సమిమిళితనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, శ్రీలంక. మలేసియాలో గాలించి దర్యాప్తుజరిపి వీరిని పట్టుకున్నారు.

యీముఠావారు మొత్తం 8 లక్షల 60 వేల పైన విలువగల ధనాన్ని, వస్తువులను ధనికులనుండి దోచుకున్నట్టు తెలుస్తోంది.

వీరిని అరెస్టుచేసిన తదుపరి వీరినుండి మొత్తం 3 లక్షల విలువగల నగదు, విదేశాల గుర్తులుగల బంగారం ముద్దలు, నగలు వెండిసామాన్లు దుస్తులు కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

హిందీ భాషద్వారా భారతీయతత్వదర్శనం

(1వ పేజీ తరువాయి

హిందీ కేవలం అంతర్రాష్ట్రీయ భాష మాత్రమే కాదని పరస్పరపు నాలుగు ప్రధాన భాషలలో ఒకటని పేర్కొన్నారు

హిందీ భాషద్వారానే జయటి ప్రపంచం భారతీయ సంస్కృతిని ఆధ్యాత్మికవాదాన్ని గ్రహించగలదని ఇతర దేశాలలోని విశ్వవిద్యాలయాలు కళాశాలల్లో హిందీబోధన జరుగుతుండటానికి కారణం ఇదేనని శ్రీరామ్‌గులామ్ అన్నారు ఈ సదస్సు బారి ఆత్మకమైన సంచలన అని మారిషస్‌లో కూడా అధిక సంఖ్యాకులు మాట్లాడేది అరం దేసుకొనేది హిందీయేనని మారిషస్‌కు భారతదేశానికిగల పరస్పర సంబంధం హిందీయేనని ఆయనఅన్నారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మారిషస్ ప్రధాని రామ్‌గులామ్ హిందీలోనే ప్రసంగించారు వివిధ రంగాలలో భారతదేశం సాధిస్తున్న ప్రగతి మారిషస్ ప్రజలకు గర్వకారణమని మారిషస్ ప్రధాని తెలిపారు. అంతర్జాతీయ అవగాహనను పెంపొందించడానికి హిందీని ప్రధాన సాధనంగా చేయడానికి పండితులు రచయితలు కృషి చేయాలని అయన కోరారు.

నాగపూర్‌కు నిర్మీత సమయానికి రెండు గంటలు ఆలస్యంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మారిషస్ ప్రధాని రామ్‌గులామ్‌ను వెంటబెట్టుకొనివచ్చారు ఢిల్లీలో దట్టమైన పొగ మంచు వ్యాపించి ఉండటం వల్ల వారి విమానం రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరింది ఈ విమానంలో రామ్‌గులామ్ సతీమణి కేంద్ర మంత్రులు కమలాపతి త్రిపాఠి డాక్టర్ కరణ్‌సింగ్ రాజ్ బహదుర్ విద్యాచరణ్ శుక్లా వెళ్ళారు

ప్రధాని పత్రికలకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి వి. పి నాయక్ పరిచయం హిందీ సదస్సు కార్యదర్శి అనంత్‌గోపాల్ శేవడే స్వాగతం చెప్పారు ఈ సదస్సు ఆహ్వాన సంఘం అధ్యక్షులు ముఖ్యమంత్రి అయిన వి. పి నాయక్ తమ ప్రసంగంలో దేశభాషలన్నీ దేవనాగరి లిపిని స్వీకరించాలని సూచించారు

పధాని సహాయకనిధికి మారిషస్ విరాళం

న్యూఢిల్లీ, జనవరి 10

ప్రధాని సహాయకనిధికి మారిషస్ ప్రధాని శ్రీరామ్‌గులామ్ 2 లక్షల ఐదు వేల రూపాయల నిధి ని విరాళంగా ఇచ్చారు ఈమేరకు ఒక చెక్కును నేడు ఆయన శ్రీమతి గాంధీకి అంద చేశారు.

గుజరాత్‌లో అస్పృశ్యతా నివారణ కార్యక్రమాలు

అహమ్మదాబాద్, జనవరి 10 (పి.టి ఐ)

ఇదివరలం గుజరాత్‌లో నిర్వహించిన అస్పృశ్యతా నివారణ వారోత్సవాల సందర్భంగా హరిజనులపై కులాలువారీగా సమానంగా 10 వేల దేవాలయాలలో దేవదర్శనం చేయుతున్నారనీ 21 వేల బావులనుండి నీటిసరఫరా పథకాల నుండి మంచినీటి సౌకర్యం పొందారనీ గుజరాత్ గవర్నరు శ్రీ కె. కె. విశ్వనాథన్ నిన్న ఆకాశవాణి ప్రసంగంలో తెలియజేశారు

21 వేల హోటళ్ళు, పిండిమరల ప్రాంతాలలో కూడా హరిజనులకు పెద్దకులాల వారితో సమానంగా ప్రవేశం లభించిందని ఆయన అన్నారు

ఈ నెల 30న ప్రారంభమయే గాంధి నిర్వాణవారోత్సవాల సందర్భంగా మరో సారి అస్పృశ్యతా నివారణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు

ఆహార రంగంలో ఆందోళన లేదని జగజీవన్ రామ్ వెల్లడి

కలకత్తా, జనవరి 10 (పి.టి ఐ)

ఆహార రంగంలో గత ఏడిలలో ఉన్నంత ఆందోళన ఇప్పుడులేదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు

ఢిల్లీనుండి ఇక్కడకు రాగానే విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడినప్పుడు అయన అలా అన్నారు

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వాహక బోర్డు

హైదరాబాద్, జనవరి 10 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మేనేజిమెంటు బోర్డుకు విధానపరిషత్తు సభ్యులు [illegible] కృష్ణారావు [illegible] రామ్‌దేవ్‌రెడ్డిని విధానపరిషత్తు సభ్యులు ఎన్నుకొన్నారు.

నిర్బంధంలో ఉన్న రైల్వేఅధికారి గది తనిఖీ

గోరఖ్‌పూర్, జనవరి 10 (పి టి ఐ.)

సమ సిహార్‌లో బాంబు పేలుడు సందర్భంగా నిర్బంధంలోకి తీసుకొనబడిన ఈశాన్య రైల్వే అకౌంట్సు ఆఫీసరు శ్రీ మహాదేవ్‌సాహు నివసిస్తున్న ఒక బంగాలోని గదిని సి.బి ఐ అధికారులు తనిఖీ చేశారు అత్యంతరహస్యమైన పత్రాలు లభించినట్టు తెలుస్తున్నది.

క్షారమయమైన భూములు సద్వినియోగం చేయడానికి చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 10

మన దేశంలో 70 లక్షల హెక్టార్ల విస్తీర్ణంగల పొంతంలో చవుడు భూములు ఉన్నాయి. షారం లేక ఉప్పు శాతం ఎక్కువగా ఉన్న ఈ భూములలో అసలుపంటలు పండకపోవడం, ఒకవేళ పండినా దిగుబడి చాలా తక్కువగా ఉండడం జరుగుతున్నది. ఇలాంటి భూములను వ్యవసాయయోగ్యం చెయ్యడానికి సంబంధించిన పరిశోధన జరిపేందుకు 1969లో కర్నూలులో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఒకటి ఏర్పాటయింది ఈ సంస్థ ఎన్నో ప్రయోగాలను నిర్వహించిన మీదట చవుడు నేలలను మెరుగుపరచడానికి కొన్ని మెళకువలను రూపొందించగలిగింది. షారం ఎక్కువగా ఉండే భూములలో అవసరాన్నిబట్టి ఎకరానికి రెండునుంచి ఆరు టన్నులవరకు జిప్సం వేసి ఆ భూములు వ్యవసాయయోగ్యం అవుతాయని ఈ సంస్థలోని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు షారం ఎక్కువగా ఉండే భూములలో సత్రజని, జింకు (తుతుభాగం) చాలా తక్కువగా ఉంటాయని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు ఇలాంటి భూములలో మామూలు భూములలోకన్నా 15 నుంచి 20 శాతందాకా ఎక్కువ సత్రజని ఉన్నది మరో ఇద్దరు పిల్లలు కూడా వెయ్యడం అవసరం అని వారు భావిస్తున్నారు

షారం ఎక్కువగా ఉండే భూములు [illegible] పండ్ల దిగుబడికి చాలా అనువుగా ఉంటాయి.

ఈ భూములకు సరిపోయే పంటలను రూపొందిస్తున్నారు. ఈ భూములను వ్యవసాయయోగ్యం చెయ్యడానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సరిగా ఉపయోగించుకొంటే ఆహారధాన్యాల రంగంలో అధికోత్పత్తి సాధించగలమని ఈ సంస్థ విశ్వాసం.

రాతిబండ మీద పడగా నలుగురుపిల్లల మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10

చిత్తూరు జిల్లాలోని వినాయకపుర

ఎం. బి. బి. ఎస్.

జనవరి 15వ తేదీ నుండి నూతన కోర్సులు ప్రారంభింపబడనున్నవి. ఉదయము మరియు సాయంత్రం తరగతులు గలవు. బాలికలకు ప్రత్యేక తరగతులు గలవు.

రావూస్ ట్యుటోరియల్స్
బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు.
ఫోను: 51577

(Khan & Sons)

బి ఏ బి కామ్, బి ఎస్సీ,

పార్టు I మరియు II
మార్చి'75, అక్టోబరు'75

తరగతులు ప్రారంభింపబడినవి. ఉదయం తరగతులు బాలికలకు మాత్రమే. సాయం తరగతులు బాలికలకు మరియు బాలురకు వేరుగనే వేరుగ

రావూస్ ట్యుటోరియల్స్
బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు. ఫోను 51617

(Khan & Sons)

బహిరంగ ప్రకటన

నా క్లయింటు శ్రీ డి నారాయణ హైదరాబాదు బోలక్‌పూరిలో గల నెం 1-4-429 మండి 481 (దొడ్డి మినహాయించి) ఇంటిని యజమానులగు శ్రీమతి పద్మావతి నుండి కొనుటకు అంగీకరించి ధరావతు పైకాన్ని గూడా చెల్లించినారు మరియు అమ్మకపు దస్తావేజులు త్వరలో అమలు పర్చబడును.

పై ఆస్తిపై ఇతరులెవరైనా హక్కులు, దస్తావేజులు, క్లయిములు లేదా ఆస్తి వున్నయెడల అట్టి వారిని సంబంధించిన డాక్యుమెంటుతో వారాపూర్వకంగా దిగువ పేరునామవద్ద నాకు 7 రోజులలోగా అందజేయవలెను. లేనట్లయితే ఆ తదుపరి ఏ క్లయిములకు సంబంధించి ఎట్టివివరము లేకుండా అమ్మకపు దస్తావేజులు రిజిస్టరు చేయబడును.

ఎల్. కె శ్రీనివాసరావు
అడ్వొకేట్
4-5-485, సుల్తాన్‌బజార్,
హైదరాబాదు-1.
టెలి: 56654

(R-6602)

పొంగల్ మరియు సంక్రాంతి పండుగలకు

ప్రతిరోజు క్రొత్త స్టాకు వస్తున్నది!
మిల్లు రేటుకు మేలైన చీరెలు ఖరీదు చేయండి!
మార్కెట్ రేటుకంటే తక్కువ!

అఖిలభారత చీరెలఎగ్జిబిషన్

అఖిల భారత చీరెల తయారీదార్ల గొప్ప సంచార యూనిట్

వేళలు:- ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు (మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు లంచ్ విరామం) వారపు సెలవు లేదు

ప్రదేశం:- నియో మైసూర్ కేఫ్ కాంపౌండ్
నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్.

గమనిక: అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన, హైదరాబాద్‌లో మా స్టాల్ లేదు

టెండరు నోటీసు

గ్రామ పంచాయతీ కార్యాలయము బాలానగరు
తా॥ పశ్చిమ, జి॥ హైద్రాబాదు (ఆం ప్ర)
తేది: 7-1-1975

క్రమ సంఖ్య	పని పేరు	ఎస్టిమేటు రూపాయలు	ధరావతు మొత్తము రూ॥ పై
1.	హరిజన వాడలో మంచినీటిబావి నిర్మాణము.	2000	50-00
2.	రాజు కాలనీలో పబ్లిక్ మంచినీటి బావి నుండి ఇంటి నెం. 5-74 వరకు మురుగు కాలువ నిర్మాణము	4900	122-50
3	రాజు కాలనీలో గాంధి విగ్రహము నుండి రాంచంద్రయ్య హోటల్ వరకు మురుగు కాలువ నిర్మాణము.	1800	45-00
4.	రాంచంద్రయ్య హోటల్ నుండి ఇంటి నెం. 5-77 వరకు మురుగు కాలువ నిర్మాణము	3250	81-25
5.	ఇంటి నెం. 5-77 నుండి అగారెడ్డి ఇంటి వరకు మురుగు కాలువ నిర్మాణము	3250	81-25
6	ఇంటి నెం. 6-65 నుండి 7-49 వరకు మురుగు కాలువ నిర్మాణము.	1100	27-50
7.	ఇంటి నెం 7-49 నుండి 7-28 వరకు మురుగు కాలువ నిర్మాణము.	1800	45-00
8.	ఇంటి నెం. 8-41 నుండి 8-31 వరకు మురుగు కాలువ నిర్మాణము	2700	67-50
9.	ఇంటి. నెం. 8-60 నుండి 8-84 వరకు మురుగు కాలువ నిర్మాణము	2500	62-50
10	పబ్లిక్‌బావి నుండి ఇంటి. నెం. 5-74 వరకు మొరము రోడు వేయుటకు.	1000	25-00
11.	షేక్ మూసా ఇంటి. నుండి మహ్మద్ రఫీక్ ఇంటి వరకు మురుగు కాలువ నిర్మాణము.	1500	37-50
12.	అబుల్ రహమాన్ ఇంటి నుండి రామారావు ఇంటివద్ద గల బావి వరకు మురుగు కాలువ నిర్మాణము.	1600	40-00
13.	పులి లక్ష్మమ్మ ఇంటి నెం. 1-1 నుండి రాజు కాలనీ రోడు వరకు డాంబరు రోడు వేయుట.	5000	125-00
14	గ్రామ పంచాయతీ ఆఫీసు నుండి ప్రభుత్వ హైస్కూలు వరకు డాంబరు రోడు వేయుట.	3000	75-00
15	ఇంటి నెం. 5-68 నుండి 5-71 వరకు మురుగు కాలువ నిర్మాణము	1500	37-50
16.	రాజు కాలనీలో కమ్యూనిటీహాలు నిర్మాణము	10,000	250-00
17.	హరిజన ఐస్ బాలానగరులో కమ్యూనిటీ హాలు నిర్మాణము	10,000	250-00
18.	రాజు కాలనీలో మురుగుదొడ్డి నిర్మాణము	5000	125-00
19.	రాజు కాలనీలో మరుగుదొడ్డ నిర్మాణము	5000	125-00

గమనిక :- పై పనులు పూర్తి చేయుటకు కావలసిన వివరములు కార్యనిర్వాహక అధికారిగారి నుండి తెలుసుకోగలరు. టెండరు తేది: 15-1-1972 మధ్యాహ్నము గం॥ 4వరకు స్వీకరించబడును అదేరోజుమధ్యాహ్నము గం. 5కు టెండరు పరిశీలింపబడును టెండర్లను అంగీకరించుటకు గాని, తిరస్కరించుటకుగాని ఎట్టి పరిస్థితిలోనైనా పంచాయతి కమిటీకు అధికారముండును.

ఎన్ బాబయ్య
సర్పంచు
గ్రా॥ పం॥ బాలానగర్

డి.ఏ. సమస్య ఇంకా నిర్ణయం కానిస్థితి

న్యూఢిల్లీ, జనవరి 10 (పిటిఐ)

